సాక్షి
రంగారెడ్డి
బుధవారం । 1 । ఫిబ్రవరి । 2023



కౌన్సిల్ సమావేశం వాయిదా

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ సాధారణ సమావేశానికి కౌన్సిలర్లంతా డుమ్మా కొట్టారు. కో ఆప్షన్ మెంబర్ ఒక్కరే హాజర్యారు. 8లో▸



నూనె గింజల సాగులో జాగ్రత్తలు

నూనెగింజల సాగులో రైతులు జాగ్రత్తలు పాటించాలని రాజేంద్రనగర్ శాస్త్రవేత్త, సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ సూచించారు. 8లో▸

డైట్‌లో ప్రవేశాలకు అవకాశం

వికారాబాద్ అర్బన్: డైట్ కాలేజీల్లో ప్రవేశాలకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో డీఈఈ సెట్ 2022 రెండేళ్ల కోర్సులో చేరేందుకు మూడో విడత సర్టిఫికెట్ల పరిశీలన నిర్వహించనున్నట్లు వికారాబాద్ డైట్ కాలేజీ ప్రిన్సిపాల్ రామాచారి తెలిపారు. ఈ నెల 3న వికారాబాద్‌లోని ప్రభుత్వ డైట్ కళాశాలలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ఉంటుందని పేర్కొన్నారు.

న్యూస్‌రీల్

లేగదూడలకు వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి

జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ అంజిలప్ప



టీకా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ అంజిలప్ప

కేశంపేట: పాడి రైతులు పశువులకు సోకే వ్యాధుల నుంచి రక్షించుకునేందుకు టీకాలు వేయించాలని జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ అంజిలప్ప సూచించారు. మండల కేంద్రంలో పశువైద్యశాఖ అధ్వర్యంలో మంగళవారం టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 4 నుంచి 9 నెలల వరకు ఉన్న లేగదూడలకు ప్రభుత్వం బ్రూ సెలోసిస్ వ్యాధి టీకాలను ఉచితంగా అందిస్తోందని తెలిపారు. ఫిబ్రవరి 5వ తేదీ వరకు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ నివేదిత, జూనియర్ పశువైద్యాధికారి రాజీవ్ పైలెట్, మోసిన్, రాఘవేందర్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిపథ్ వీరులకు సన్మానం



అగ్నిపథ్‌కు ఎంపికైన యువకులను సన్మానిస్తున్న ఏసీపీ కుషాల్కర్

షాద్‌నగర్: దేశ సేవలో యువత రాణించాలని షాద్‌నగర్ ఏసీపీ కుషాల్కర్ అన్నారు. భారత ప్రభుత్వం అగ్నిపథ్ పథకంలో భాగంగా త్రివిధ దళాల్లో నిర్వహించిన నియామకాల్లో ఎన్నికైన అగ్నిపథ్ వీరులను మంగళవారం ఆయన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. దేశ రక్షణ కోసం పని చేసేందుకు యువత ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. దేశ రక్షణలో నిరుపేద కుటుంబాలకు చెందిన యువత భాగస్వామ్యం కావడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో కోచ్ నరేందర్ పాల్గొన్నారు.

కంటి వెలుగును పకడ్బందీగా నిర్వహించాలి



హైతాబాద్‌లో కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న జయేష్‌రంజన్

చేవెళ్ల: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర సమాచార సాంకేతి కశాఖ, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్‌రంజన్ పేర్కొన్నారు. మండల పరిధిలోని హైతాబాద్‌లో మంగళవారం కన్సర్న్ ఇండియా వారి సహకారంతో నిర్మించిన ప్రాథమిక వైద్య ఆరోగ్య ఉపకేంద్ర భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం కంటి వెలుగు ఎలా జరుగుతుందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అవసరమైన వారికి కళ్లద్దాలు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ వెంకటేశ్వర్‌రావు, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ దామోదర్, మండల వైద్యాధికారులు వరలక్ష్మి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాదయాత్రపైకి దూసుకొచ్చిన ట్రాక్టర్

- ఒకరి మృతి
- నలుగురికి తీవ్ర గాయాలు

యాచారం: మద్యం మత్తులో ట్రాక్టర్ నడిపిన డ్రైవర్ గడ్డమల్లయ్యగూడ గ్రామంలో ప్రగతి నివేదిక పాదయాత్ర సభ మీదకు దూసుకెళ్లాడు. ఈ సంఘటనలో ఒకరు మృతి చెందగా నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. సీఐ లింగయ్య తెలిపిన ప్రకారం.. మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్‌రెడ్డి యాచారం మండలంలో నిర్వహిస్తున్న ప్రగతి నివేదిక పాదయాత్ర సభ మంగళవారం రాత్రి గడ్డమల్లయ్యగూడకు చేరింది. అదే గ్రామానికి చెందిన డ్రైవర్ నర్రె శంకరయ్య మద్యం తాగి ట్రాక్టర్ నడుపుతూ సభలో ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలపైకి దూసుకొచ్చాడు. గడ్డమల్లయ్యగూడకు చెందిన నర్రె జంగయ్య (80) తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇదే గ్రామానికి చెందిన లక్ష్మయ్య, విజయమోహన్‌రెడ్డి, మౌనిక, చింతుల్ల గ్రామానికి చెందిన రాజశేఖర్‌రెడ్డితో పాటు మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సీఐ తెలిపారు. క్షతగాత్రులను ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పరామర్శించారు.

రక్షణకు శిక్షణ

- బాలికల ఆత్మరక్షణకు కరాటేలో తర్ఫీదు
- జిల్లాలో 305 పాఠశాలల ఎంపిక
- శిక్షణ కోసం రూ.15.25 లక్షలు కేటాయింపు



కరాటేలో శిక్షణ పొందుతున్న బాలికలు

కద్లాల్: పోకిరీల ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు.. వేధింపుల నుంచి తమను తాము రక్షించుకునేందుకు పాఠశాలల్లో చదివే బాలికలకు స్వీయరక్షణ కోసం కరాటేలో శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా రాణీలక్ష్మీబాయి ఆత్మరక్ష ప్రశిక్షణ్ సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రామ్స్ ఫర్ గర్ల్ కింద జిల్లాలో బాలికలు అధికంగా ఉన్న ప్రభుత్వ ఉన్నత, ప్రాథమికోన్నత, కేజీబీవీ పాఠశాలలను ఎంపిక చేశారు. ఆయా పాఠశాలల్లో బాలికల ఆత్మ రక్షణకు ఉపయోగపడేలా కరాటేలో శిక్షణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు. జనవరి 24న జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా లాంఛనంగా కరాటే శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నెల రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణతో బాలికల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుందని విద్యార్థినులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇప్పటికే పలు పాఠశాలల్లో ప్రారంభం..

జిల్లాలో అత్యధికంగా బాలికలు ఉన్న జెడ్పీ హైస్కూల్స్, ప్రాథమికోన్నత పాఠశాలలు, కేజీబీవీల్లో మొత్తం 305 పాఠశాలలను కరాటే శిక్షణకు ఎంపిక చేశారు.

- జిల్లాలో ఇప్పటికే 275 పాఠశాలల్లో శిక్షణ ప్రారంభమైంది.
- బాలికలకు కరాటే, కుంగ్‌ఫూ, జూడో వంటి రక్షణ క్రీడల్లో శిక్షణ ఇస్తున్నారు.
- పాఠశాలకు రూ.5 వేల చొప్పున, 305 పాఠశాలలకు రూ.15.25 లక్షలు కేటాయించారు.
- ఇందులో నుంచి శిక్షణ మాస్టర్లకు వేతనం చెల్లించనున్నారు.
- ఫిబ్రవరి 23 వరకు కరాటే శిక్షణ కొనసాగనుంది

మనోధైర్యం పెరుగుతుంది..



కరాటే శిక్షణతో బాలికల్లో మనోధైర్యం, ఆత్మ విశ్వాసం పెరుగుతాయి. ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుంది. బాలికలు శిక్షణను సద్వినియోగం చేసుకుని ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించుకోవాలి. అన్ని రంగాల్లో రాణించి జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలి.

– అనిత, ఎస్‌వో, కద్లాల్, కేజీబీవీ

సద్వినియోగం చేసుకోవాలి



కరాటే శిక్షణను ఆయా పాఠశాలల్లో చదివే బాలికలు సద్వినియోగం చేసుకోవాలి. పాఠశాల స్థాయిలోనే శిక్షణ పొందడం ద్వారా బాలికల్లో ఆత్మస్థైర్యం పెరుగుతుంది. ఏకాగ్రత పెరగడంతోపాటు తమను తాము రక్షించుకుంటామనే నమ్మకం, దృఢ సంకల్పం కలుగుతాయి.

– సర్దార్‌నాయక్, ఎంఈవో, కద్లాల్

కొత్త కలెక్టర్‌గా హరీశ్

అమయ్‌కుమార్ మేడ్చల్‌కు బదిలీ



హరీశ్

సాక్షి, రంగారెడ్డిజిల్లా: సుదీర్ఘకాలం కలెక్టర్‌గా పని చేసిన అమయ్‌కుమార్ మేడ్చల్‌కు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో ఇప్పటి వరకు మేడ్చల్ కలెక్టర్‌గా పని చేసిన హరీశ్ వచ్చారు. గ్రూప్–1 కేడర్‌కు చెందిన ఆయన గతంలో ఇదే (ఉమ్మడి) జిల్లాలో జాయింట్ కలెక్టర్‌గా పని చేశారు. కొంత కాలం ఇన్‌చార్జి కలెక్టర్‌గా పని చేసిన అనుభవం ఉంది. ఇప్పటి వరకు ఇక్కడ కలెక్టర్‌గా విధులు నిర్వర్తించిన అమయ్‌కుమార్ భూ రికార్డుల ప్రక్షాళన ప్రక్రియలో భాగంగా ఇప్పటి వరకు 1,02,575 దరఖాస్తులకు పరిష్కార మార్గం చూపించారు. ధరణి సమస్యల పరిష్కారంలో రాష్ట్రంలోనే జిల్లాను ప్రథమస్థానంలో నిలిపారు. సమీకృత జిల్లా అధికారుల సముదాయం (కలెక్టరేట్) భవనం పనుల పర్యవేక్షణ, ప్రారంభోత్సవంలో ప్రత్యేక శ్రద్ధ చూపించారు. పరిశ్రమలు, ఇతర ప్రభుత్వ అవసరాలకు భూముల సేకరణ విషయంలో ఎలాంటి వివాదాలు లేకుండా చూశారు. ప్రస్తుతం మేడ్చల్ నుంచి బదిలీపై వస్తున్న హరీశ్‌కు సైతం జిల్లాపై పూర్తి పట్టుంది. యాచారం ఫార్మాసిటీ భూసేకరణ, నష్టపరిహారం చెల్లింపు, నిషేధిత జాబితాలో పట్టా భూములు, ప్రభుత్వ భూముల పరిరక్షణ, వంటి అంశాలు సవాల్‌గా నిలువనున్నాయి.

పచ్చదనం ఉట్టిపడేలా 'స్ట్రీట్ సర్క్యూట్'

- శరవేగంగా ఫార్ములా ఈ– ట్రాక్ పనులు
- 20 వేల మంది వీక్షించేలా గ్యాలరీలు
- ట్రాక్‌ను సందర్శించిన అర్వింద్‌కుమార్

సాక్షి, సిటీబ్యూరో: ఫార్ములా– ఈ– పోటీలను ఈ నెల 11న ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు పనుల్లో ప్రభుత్వం వేగం పెంచింది. అంతర్జాతీయ ప్రమాణాల మేరకు నెక్లెస్ రోడ్డులో సిద్ధం చేసిన 2.8 కిలోమీటర్ల స్ట్రీట్ సర్క్యూట్‌ను మరింత అందంగా ఆహ్లాదంగా మార్చేందుకు నెక్లెస్ రోడ్డు మార్గంలోనూ, ట్రాక్‌కు ఇరువైపులా గ్రీనరీని ఏర్పాటు చేస్తున్నారు. మరోవైపు హెచ్‌ఎండీఏ కమిషనర్ అర్వింద్ కుమార్ వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులతో కలిసి మంగళవారం నెక్లెస్ రోడ్డులోని ఫార్ములా–ఈ ట్రాక్‌ను సందర్శించారు. పోటీలకు గడువు సమీపిస్తుండటంతో అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు.

విలాసవంతంగా గ్యాలరీలు..

- తొలిసారి నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఫార్ములా– ఈ పోటీలను వీక్షించేందుకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి, వివిధ దేశాల నుంచి సందర్శకులు తరలిరానున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని వీఐపీ గ్యాలరీలను అత్యంత విలాసవంతంగా రూపొందిస్తున్నారు.
- గ్యాలరీల నుంచి పోటీలను దగ్గరగా చూసే అవకాశం ఉంటుంది. వీఐపీ గ్యాలరీలతో పాటు 20 వేల మందికి పైగా కూర్చొని వీక్షించేందుకు అనుగుణంగా గ్యాలరీలను సిద్ధం చేస్తున్నారు.



అధికారులతో కలిసి జాబ్‌మేళా ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

జాబ్ మేళాను వినియోగించుకోవాలి

హుడాకాంప్లెక్స్: విద్యావంతులు, నిరుద్యోగ యువత ఈ నెల 11న సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించే మెగా జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే, మూసీ రివర్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సూచించారు. ఇండోర్ స్టేడియంలో జాబ్ మేళా ఏర్పాట్లను మంగళవారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే ఇది అతిపెద్ద జాబ్ మేళా అని, దాదాపు 108 కంపెనీలు పాల్గొంటాయని, 10వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగావకాశం లభిస్తుందన్నారు. 7వ తరగతి నుంచి పీజీ వరకు ఉత్తీర్ణులైనవారంతా పాల్గొనవచ్చని సూచించారు. దివ్యాంగ, మూగ, చెవిటి, అంధులు, బధిరులు, ట్రాన్స్‌జెండర్స్ సైతం తమ పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. మేళాలో ఉద్యోగం వచ్చిన వారికి అదే రోజు సాయంత్రం అపాయింట్‌మెంట్ ఆర్డర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మేళా ఉంటుందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, శ్రీనివాస్‌గౌడ్ సహకారంతో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, ఉద్యోగాన్ని బట్టి వేతనం రూ.15వేల నుంచి రూ.లక్ష వరకు ఉంటుందని సుధీర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో డీవైఎస్‌ఓ వెంకటేశ్వర్లు, సెట్విన్ ఎం.డి.వేణుగోపాల్‌రావు, మన్మోహన్, అనంతుల రాజిరెడ్డి, రామాకాంత్, రామ్‌కళ్యాణ్, చంద్రశేఖర్‌రెడ్డి, తిలక్, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం డీసీపీగా శ్రీనివాస్



మహేశ్వరం: మహేశ్వరం డీసీపీ (డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్)గా చింతమనేని శ్రీనివాస్‌ని నియమిస్తూ డీజీపీ అంజనీకుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. మహేశ్వరం డివిజన్– మహేశ్వరం, కందుకూరు, బాలాపూర్, పహాడిషరీఫ్, ఇబ్రహీంపట్నం డివిజన్, ఇబ్రహీంపట్నం, ఆదిబట్ల, మంచాల, యాచారం, మాడ్గుల పోలీస్ స్టేషన్లను కలుపుతూ మహేశ్వరం డీసీపీ జోన్‌గా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. గతంలో మహేశ్వరం, ఇబ్రహీంపట్నం డివిజన్లు ఎల్బీనగర్ డీసీపీ జోన్ కింద ఉండేవి. విద్యాశాఖ మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని మహేశ్వరం ప్రాంతంలో నూతన పరిశ్రమలు, ఐటీ జోన్స్, టాటా ఏరోస్పేస్, రక్షణ రంగ సంస్థలు, జిల్లా కలెక్టర్ కార్యాలయం, చుట్టూ భారీ పరిశ్రమలు ఏర్పాటు కానుండడంతో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రజలందరికీ రక్షణ, పోలీస్ సేవలు మెరుగ్గా అందించేందుకు మహేశ్వరం డీసీపీ జోన్‌ను ఏర్పాటు చేయించారు. నూతనంగా ఏర్పాటైన మహేశ్వరం డీసీపీ కార్యాలయానికి నూతన డీసీపీగా హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో విధులు నిర్వర్తిస్తున్న చింతమనేని శ్రీనివాస్ మహేశ్వరం డీసీపీగా ప్రభుత్వం నియమించారు. ఇదివరకు ఇబ్రాహీంపట్నం, శంషాబాద్ ఏసీపీగా పని చేశారు. మహేశ్వరం డీసీపీగా ప్రభుత్వం ఇటీవల విభజించి కొత్తగా ఏర్పాటు చేసింది.

బాధ్యతల స్వీకరణ

పహాడీషరీఫ్: మహేశ్వరం జోన్ డీసీపీగా చింతమనేని శ్రీనివాస్ మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ ఆవరణలోని తాత్కాలిక కార్యాలయంలో ఆయన విధులు ప్రారంభించారు. డీసీపీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మహేశ్వరం, ఇబ్రహీంపట్నం ఏసీపీలు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జోన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు రౌండ్ ది క్లాక్ పోలీస్ నిఘా కొనసాగుతుందని ఈ సందర్భంగా డీసీపీ పేర్కొన్నారు. కార్యక్రమంలో పహాడీషరీఫ్, బాలాపూర్, మహేశ్వరం, కందుకూరు, ఇబ్రహీంపట్నం, ఆదిబట్ల, యాచారం, మాడ్గుల, మంచాల పోలీస్‌స్టేషన్ల ఎస్‌హెచ్‌వోలు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో విజయం మనదే

బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌రావు

షాద్‌నగర్‌రూరల్: విశ్వాసంతో పని చేస్తే రాబోయే ఎన్నికల్లో విజయం మనదేనని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌రావు అన్నారు. షాద్‌నగర్ పట్టణ శివారులోని కుంట్లరాంరెడ్డి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం పార్టీ జిల్లా అధ్యక్షుడు బొక్కా నర్సింహారెడ్డి అధ్యక్షతన పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌రావు, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు ఆచారి, కొప్పు భాషా, రాష్ట్ర అధికార ప్రతినిధి వీరేందర్‌గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ప్రదీప్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణలో రాచరిక వ్యవస్థ కొనసాగుతోందని, రావణ రాజ్యాన్ని తరిమేసి రామరాజ్య స్థాపన కోసం అందరూ శక్తి వంచనలేకుండా పోరాటం చేయాలన్నారు. అసెంబ్లీకి ముందస్తు ఎన్నికలు వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని, నాయకులు ఏకతాటిపైకి వచ్చి ఐదు నెలలు పాటు విశ్రమించకుండా పార్టీ కోసం కష్టపడి పని చేయాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ 90 స్థానాల్లో విజయం సాధిస్తుందని జోస్యం చెప్పారు. మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ప్రజా ధనాన్ని దోచుకునే పార్టీలేనని విమర్శించారు. జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేసేందుకు చాలామంది నేతలు అన్ని నియోజకవర్గాల్లో పోటీ పడుతున్నారని అన్నారు. జనాదరణ ఉన్న వారికే అధిష్టానం టికెట్ ఇస్తుందని అన్నారు. సమావేశంలో నాయకులు ప్రేమ్‌రాజు, అందెల శ్రీరాములు, లచ్చిరెడ్డి, శ్రీవర్ధన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, మిథున్‌రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, అందె బాబయ్య, పాపయ్య, సుధాకర్ శర్మ, కంచర్ల ప్రకాష్, అశోక్‌గౌడ్, కక్కునూరి వెంకటేష్‌గుప్తా, మల్లెలం మురళీ, ప్యాట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ



స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరిస్తున్న ఏసీపీ శ్రీధర్‌రెడ్డి

హుడాకాంప్లెక్స్: నిరుద్యోగ యువత ప్రస్తుత పోటీని సమర్థవంతంగా ఎదుర్కొని కష్టపడి చదివి ఉద్యోగాలు సాధించాలని ఎల్‌బీనగర్ ఏసీపీ శ్రీధర్‌రెడ్డి ఆకాంక్షించారు. సరూర్‌నగర్‌లో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం వీఎంఆర్ లాజిక్స్ వారు రూపొందించిన రీజనింగ్ క్లాస్ నోట్స్, అర్థమెటిక్ క్లాస్ నోట్స్, న్యూ ఎడిషన్ బుక్స్‌ను ఏసీపీ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం వేలకొద్ది ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేసిందని అన్నారు. ప్రతి విద్యార్థి సమయాన్ని వృథా చేసుకోకుండా పుస్తకంతో ఎక్కువగా గడపాలన్నారు. కృషి, పట్టుదల ఉంటే గమ్యాన్ని చేరుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో వీఎఫ్‌జీ చైర్మన్ శ్రీనివాస్, ఏఎస్పీ విజయ్‌కుమార్, వీఎఫ్‌జీ డైరెక్టర్ మనోహర్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వెంకటేశ్ పాల్గొన్నారు.

సబర్మతిలా మెరిసేనా!

మూసీ నది ప్రక్షాళన, సుందరీకరణపై ఆశలు



- కేంద్ర ప్రభుత్వ సాయానికి ఎదురుచూపులు
- జాతీయ నదీ పరిరక్షణ పథకం కింద నిధులు
- విడుదల చేయాలని రాష్ట్ర సర్కారు వినతి
- నేటి కేంద్ర బడ్జెట్‌లో ప్రాధాన్యం దక్కేనా?

సాక్షి, సిటీబ్యూరో: మహానగర భాగ్య రేఖ.. చారిత్రక మూసీ నది సుందరీకరణ, అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టే బడ్జెట్‌లో నిధుల వరద పారిస్తుందనే ఆశతో నగరవాసులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గుజరాత్‌లోని సబర్మతి నది తరహాలో మూసీ ప్రక్షాళన, సుందరీకరణకు సుమారు రూ.5,500 కోట్లు అవసరమవుతాయని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి నివేదించింది. జాతీయ నదీ పరిరక్షణ పథకం రెండోదశ కింద ఆర్థిక సాయం అందించాలని కోరిన విషయం విదితమే.

తీరైన దారులు.. సుందర ఉద్యానాలు..

గుజరాత్‌లో కాలుష్య కోరల్లో చిక్కుకున్న సబర్మతీ నదిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. కాలుష్య కోరల నుంచి విముక్తి కల్పించడంతోపాటు తీరైన ఉద్యానాలను ఏర్పాటు చేసి స్థానికులకు ఆహ్లాదాన్ని పంచడం విశేషం. ఆ నది తరహాలో మూసీని అభివృద్ధి చేయాలని మన రాష్ట్ర సర్కారు గతంలో నిర్ణయించిన విషయం తెలిసిందే. గ్రేటర్ పరిధిలో బాపూఘాట్– ప్రతాపసింగారం మధ్యన 44 కిలోమీటర్ల మేర మూసీ నది ప్రవహిస్తోంది. ఈ మార్గంలో నూతనంగా 15 వంతెనలను నిర్మించడంతో పాటు సుందర ఉద్యానాలు, పాదచారుల దారులు, స్కైవాక్‌లు.. నదీ ప్రవాహ మార్గానికి ఇరువైపులా తీరైన రహదారులను తీర్చిదిద్దాలని ప్రభుత్వం సంకల్పించింది. ఇందుకోసం సమగ్ర మాస్టర్‌ప్లాన్ రూపొందించాల్సి ఉంది.

సమగ్ర ప్రణాళిక అమలుతోనే కల సాకారం..

నూతనంగా సిద్ధం చేయనున్న మూసీ మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి, ప్రక్షాళన, సుందరీకరణ పనులు చేపట్టాల్సి ఉంది. ప్రధానంగా నగరంలో నది ప్రవహించే బాపూఘాట్– ప్రతాపసింగారం (44 కి.మీ) మార్గంపైనే ప్రధానంగా దృష్టి సారించనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. మార్గమధ్యలో నదిలోకి గృహ, వాణిజ్య, పారిశ్రామిక వ్యర్థ జలాలు చేరకుండా సదరు నీటిని నూతనంగా నిర్మించే ఎస్టీపీల్లో శుద్ధి చేసిన అనంతరమే నదిలోకి చేరేలా ఏర్పాట్లు చేయాలి. నదికి ఇరువైపులా సుమారు 15 నూతన బ్రిడ్జీలు..14 చోట్ల సుందరమైన ఉద్యానాలను తీర్చిదిద్దాలని నిర్ణయించారు. ఇప్పటికే సిటీలో మూసీని మూసేస్తూ ఏర్పాటుచేసిన పదివేలకు పైగా ఉన్న ఆక్రమణలను తొలగించడం, పట్టా భూములు, స్థిరాస్తులు కోల్పోయే బాధితులకు పరిహారం అందజేయడం వంటి అంశాలను ఈ మాస్టర్ ప్లాన్‌లో పొందుపర్చనున్నారు.

వన్.. టు.. త్రీ..

- మూడు కమిషనరేట్ల పునర్ వ్యవస్థీకరణ కొలిక్కి
- కొత్త ఠాణాల ఏర్పాటుకు కౌంట్ డౌన్ మొదలు

సాక్షి, సిటీబ్యూరో: రాజధానిలో పెరుగుతున్న జనాభా, నేరాలతో పాటు సమకాలీన అవసరాలకు తగ్గట్టు హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్లను పునర్ వ్యవస్థీకరించడానికి ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించి కసరత్తు పూర్తి చేసిన అధికారుల కమిటీ తుది నివేదికను సర్కారుకు సమర్పించింది. ఈ పునర్ వ్యవస్థీకరణలో భాగంగా మూడు కమిషనరేట్లలో కొత్తగా పోలీసుస్టేషన్లు, డివిజన్లు, జోన్లు వస్తున్నాయి. వీటిని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఒకటి రెండు రోజుల్లో అధికారిక ఉత్తర్వులు జారీ చేయనుంది.

పెద్ద సంఖ్యలో పోలీసుస్టేషన్లు..

పోలీసు కమిషనరేట్ల పునర్ వ్యవస్థీకరణలో భాగంగా మూడింటిలోనూ కొత్త జోన్లు వస్తున్నాయి. వీటి రాకతో హైదరాబాద్‌లో ఏడు, మిగిలిన రెండు కమిషనరేట్లలో ఐదు జోన్లు ఉండనున్నాయి. మరోపక్క అవసరమైన స్థాయిలో డివిజన్లు, దాదాపు 25కు పైగా కొత్త పోలీసుస్టేషన్లు అమలులోకి తీసుకువస్తున్నారు. ప్రస్తుతం ఉన్న పోలీసుస్టేషన్ల పరిధిలోకి వచ్చే ప్రాంతాలను సాంకేతికంగా విడగొట్టడం ద్వారా వీటికి రూపమిస్తున్నారు. శాంతిభద్రతల విభాగంలో పాటు ట్రాఫిక్, స్పెషల్ ఆపరేషన్ టీమ్, సైబర్ క్రైమ్ వంటి విభాగాలను పటిష్టం చేస్తూ ఉన్నతాధికారులు జాబితాలు సిద్ధం చేశారు. వీటిని పరిశీలించిన డీజీపీ కార్యాలయం సైతం ఆమోద ముద్ర వేసి ప్రభుత్వానికి పంపింది. సర్కారు తుది పరిశీలనతో ఉన్న ఈ ప్రతిపాదనలకు ఒకటి రెండు రోజుల్లో ఆమోదముద్ర పడనుంది. వెంటనే సాధ్యమైనంత త్వరగా అమలులోకి తేవడానికి మూడు కమిషనరేట్ల అధికారులూ సిద్ధంగా ఉన్నారు.

ఇప్పటికే అధికారుల కేటాయింపు..

ఈ ఏడాది ప్రారంభం నాటికే కొత్త ఠాణాలు, డివిజన్లు, జోన్లను అమలులోకి తేవాలని అధికారులు భావించారు. అప్పటికే రూపొందిన జాబితాల్లో ఉన్న లోపాలు ఉన్నాయని, ఠాణాల విభజన సాంకేతికంగా జరగలేదని ఉన్నతాధికారులు భావించారు. దీంతో మరింత కసరత్తు చేయడం కోసం అమలు ప్రక్రియలు బ్రేక్ వేశారు. గత వారం రాష్ట్ర వ్యాప్తంగా 91 మంది ఎస్పీ, నాన్–క్యాడర్ ఎస్పీలను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ట్రాన్స్‌ఫర్స్ నేపథ్యంలోనే కొత్తగా రానున్న జోన్లకూ అధికారులను కేటాయించారు. హైదరాబాద్‌లో ఏర్పాటవుతున్న సౌత్ వెస్ట్‌జోన్‌కు ఖారె కిరణ్ ప్రభాకర్, సౌత్ ఈస్ట్‌జోన్‌కు చెన్నూరి రూపేష్, రాచకొండలోని మహేశ్వరం జోన్‌కు చింతమనేని శ్రీనివాస్, సైబరాబాద్‌లోని రాజేంద్రనగర్ జోన్‌కు జగదీశ్వర్‌రెడ్డి, మేడ్చల్ జోన్‌కు జి.సందీప్ డీసీపీగా నియమితులయ్యారు. కొత్త వాటి ఏర్పాటు అధికారిక ఉత్తర్వుల తర్వాత వీళ్లు బాధ్యతలు స్వీకరించడంతో పాటు మిగిలిన వాటికీ అధికారులను నియమించనున్నారు.

దళితులపై దాడులు సహించేది లేదు

కాంగ్రెస్ ఎస్సీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రీతమ్



విలేకరులతో మాట్లాడుతున్న ప్రీతమ్

బడంగ్‌పేట్: దళితులపై దాడులు చేసినా.. బెదిరించినా ఊరుకోమని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నగరి ప్రీతమ్ హెచ్చరించారు. మంగళవారం కార్పొరేషన్‌లోని 119 సర్వే నెంబర్లల్లో వివాదాలు చోటు చేసుకున్న నేపథ్యంలో ఆయన స్థల పరిశీలన చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గట్టు బాలకృష్ణ ఇంటికి చేరుకుని పరామర్శించారు. అధికార పార్టీ ఆగడాలకు అధైర్యపడొద్దని కాంగ్రెస్ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. టీఆర్ఎస్ పేదల పొట్టగొడుతోందని ఆరోపించారు. బీజేపీ మత విద్వేశాలు రెచ్చగొడుతుంటే మరోపార్టీ మద్యం మత్తులో ఉందని ఎద్దేవా చేశారు. 119లో జరుగుతున్న భూకబ్జాలను అడ్డుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గట్టు బాలకృష్ణను బెదిరించరాని.. ఆయను కాంగ్రెస్ అండగా ఉంటుందన్నారు. వారం రోజుల్లో వనస్థలిపురం ఏసీపీ అధికారులు కులం పేరుతో దూషించిన వ్యక్తిని అరెస్ట్ చేయకపోతే స్టేషన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న తహసీల్దార్ వ్యవహారాలను బయటపెడతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీసెల్ కన్వీనర్ మధుసూదన్, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు రవికాంత్, నియోజకవర్గం సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి, చిగురింత నర్సింహారెడ్డి, పార్టీ అధ్యక్షుడు పెద్దబావి వెంకట్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు ధన్‌రాజ్, కార్పొరేటర్ సుదర్శన్‌రెడ్డి, జగన్, బి.జంగయ్య, వరుణ్‌రెడ్డి, మహిళా అధ్యక్షురాలు అమృతా నాయుడు, విజయ్‌కుమార్, బి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి

పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి రాజేశ్

చేవెళ్ల: అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టే బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి రాజేశ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన సంఘం నాయకులతో కలిసి విలేకర్లతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ కేజీ టూ పీజీ ఉచిత నిర్బంధ విద్య నా కల అని చెప్పాడని అందుకు విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యారంగానికి 10శాతం వరకు నిధులు కేటాయిస్తే ప్రత్యేక రాష్ట్రంలో ఆరు శాతం నిధులకే పరిమితమైందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు కనీసం టాయిలెట్స్ వసతులు కరువయ్యాయన్నారు. విద్యారంగానికి సరిపడ నిధులు కేటాయించకపోవటంతో 3,500 కోట్ల స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు కె.జైపాల్, కార్యదర్శి బి.శ్రీకాంత్, గణేశ్ ఉన్నారు.

నూనె గింజల సాగులో జాగ్రత్తలు తప్పనిసరి

రాజేంద్రనగర్ శాస్త్రవేత్త డాక్టర్ జీడీ సతీశ్‌కుమార్, సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్



ముద్దెంగూడలో తెల్ల కుసుమ పంటను పరిశీలిస్తున్న డాక్టర్ జీడీ సతీశ్‌కుమార్, రత్నాకర్, రైతులు

చేవెళ్ల: నూనెగింజల సాగులో రైతులు తప్పక జాగ్రత్తలు పాటించాలని రాజేంద్రనగర్ శాస్త్రవేత్త డాక్టర్ జీడీ సతీశ్‌కుమార్, సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్ అన్నారు. మంగళవారం వారు షాబాద్ మండల పరిధిలో రైతులు సాగు చేసిన తెల్ల కుసుమ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ జీడీ సతీశ్‌కుమార్ మాట్లాడుతూ.. నూనె గింజల సాగు ప్రోత్సాహంలో భాగంగా గతేడాది అక్టోబర్‌లో ముద్దెంగూడ, తిర్మలాపూర్, ఎర్రోనిగూడ, బొబ్బిలిగామ, గొల్లూరుగూడ గ్రామాల్లో 180 మంది రైతులకు అధిక దిగుబడినిచ్చే ఐఎస్ఎఫ్–746 రకం కుసుమ విత్తనాలు పంపిణీ చేశామన్నారు. సంప్రదాయ విత్తనాలకు, భారతీయ నూనె గింజల పరిశోధనా కేంద్రం రాజేంద్రనగర్ వారు అభివృద్ధి చేసిన విత్తనాలకు పంట ఎదుగుదల, దిగుబడి విషయంపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం పూత దశలో ఉన్న కుసుమ పంటకు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు. మార్కెట్‌లో నూనెల ధరలు ఆకాశాన్నంటినందున రైతులు నూనె గింజల పంట సాగుపై దృష్టి సారించాలని సూచించారు. రైతులు సంఘంగా ఏర్పడి కావాల్సిన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు, రుణాలు యంత్రాలు సమకూర్చుకోవాలని చెప్పారు. విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేయడం, పండించిన పంటకు ధర నిర్ణయించడంలాంటి కార్యక్రమాల నిర్వాహణతో ఆర్థికాభివృద్ధి సాధించవచ్చన్నారు. మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా రైతులు ప్రకృతి మరియు సేంద్రియ పద్ధతులను ఉపయోగించి కూరగాయలు, పండ్లు ఆహార పదార్థాలను పండించాలన్నారు. దీంతో పెట్టుబడులు తగ్గడమే కాకుండా నాణ్యమైన రసాయన రహిత పంటలు పండించి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చాన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు గోపాల్‌రెడ్డి, ఆంజయ్య, సాయిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అనంతరెడ్డి, మధురెడ్డి, శంకర్, రాజేందర్‌రెడ్డి, సీహెచ్. ప్రభాకర్‌రెడ్డి, ఎండీ సలీం, ఎన్. లింగం, వెంకటయ్య, నర్సింహులు, కృష్ణ, మల్లేశ్ తదితరులున్నారు.

PUBLIC NOTICE

To,
1) Shaik Syed Khan, S/o. Gulam Jeeluni Khan, H.No.9-7-304, MD Lines, Tolichowki, Near Owaisi Community Hall, Golconda, Hyderabad - 500008.
2) Shaik Amjad, S/o. Late Shaik Fareed, H.No.9-2-410/D/6, Ground Floor, Bagdad Colony, Near Masjid E Jani Begum, Golconda, Hyderabad-500008.
Sub: Public Notice
Under instructions of my clients, they have entered in to Agreement of Sale dated 27-01-2023, with Sajeel Ahmed Khan, S/o. Aqueel Ahmed Khan, is absolute owner and peaceful owner of Agriculture Land Admeasuring Ac.0.20 Gts, in Survey No.290U/1, situated at Sirramnagar Village, Moinabad mandal, Ranga Reddy District.
The above named clients are purchasing the property if anyone having any claims or having any objections can in (7) Days to Cell Nos: 9390699937, 8341459565.
Sd/- K.RAVI KUMAR (Advocate)
office Address: 8-2-684/102/10, NBT Nagar, Banjarahills Raod No.12, Hyderabad-34., Ph No.: 9949970701.
Date: 31-01-2023.
Place: Hyderabad.

PUBLIC NOTICE

General public is hereby informed that my client Mrs. Syed Raziuddin Quadri, S/o. Riyazuddin Quadri. R/o. Banjarahills Road No.10 Hyd-TS, has intended to purchase of Plot No.C-188, In Survey Nos. 96/2 & 96/3, Admeasuring 300 sqyds, Situated at P&T Colony, Bandlaguda Jagir Village Rajendra Nagar(M) Ranga Reddy District Telangana. from its Owner Mrs. Amalus Saboor Ayesha W/o. Mr. Syed Ehsan Zafer R/O. Mehdipatnam Hyd-TS
Any person(s) having any objection/claim/rights over property for the said transaction, may approach the undersigned within (10) days with all relevant documents from the date of this publication no claim will be entertained thereafter my client will proceed for registration
Sd/- M/s. I. M. SABRY
MOHAMMED TOUFEEQ, Advocates
Bin Siddique Plaza, Old X Road, Mehdipatnam, Hyderabad -28
Cell: 9347830109, 9391342708
Date . 31.01.2023

భారతి అల్ట్రా ఫాస్ట్‌తో నిర్మాణ ప్రక్రియ వేగం

50 మంది తాపీ మేస్త్రీలకు ప్రమాదబీమా



మేస్త్రీలకు ప్రమాదబీమా బాండ్లు అందచేస్తున్న భారతి సిమెంట్ నిర్వాహకులు

బడంగ్‌పేట్: సిమెంట్ వ్యాపారంలో తిరుగులేని సంస్థగా ఎదుగుతున్న భారతి సిమెంట్ అల్ట్రా ఫాస్ట్‌తో పేరుతో ఫాస్ట్ సెట్టింగ్ సిమెంట్‌ను తెలంగాణలో విడుదల చేసింది. ఇందులో భాగంగా మంగళవారం బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధిలోని అరవింద్ స్టీల్ మార్ట్ డీలర్ దుకాణంలో తాపీ మేస్త్రీల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. ఇతర సిమెంట్‌తో పోలిస్తే భారతి అల్ట్రా ఫాస్ట్‌తో నిర్మాణ ప్రక్రియ వేగవంతంగా పూర్తవుతుందని చెప్పారు. అల్ట్రా ఫాస్ట్‌తో స్లాబులు, పిల్లర్లు, బ్రిడ్జీలు, రహదారులకు సరైన ఎంపిక అన్నారు. అల్ట్రాఫాస్ట్ వినియోగదారులకు ఉచిత సాంకేతిక సహాయం అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా 50 మందికి తాపీ మేస్త్రీలకు రూ.లక్ష ప్రమాద బీమా బాండ్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో భారతి సిమెంట్ టెక్నికల్ అధికారులు సాత్విక్, సహర్, డీలర్ అరవింద్‌రెడ్డి, తాపీ మేస్త్రీలు పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశం వాయిదా

కౌన్సిలర్లంతా గైర్హాజరు



కౌన్సిల్ సమావేశానికి హాజరైన చైర్‌పర్సన్ స్రవంతి, ఖాళీగా ఉన్న కౌన్సిలర్ల కుర్చీలు

ఇబ్రహీంపట్నం: మంగళవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ సాధారణ సమావేశానికి కౌన్సిలర్లందరూ డుమ్మా కొట్టారు. ప్రధానంగా ఎఫ్ఎస్‌టీఎఫ్‌కు డంపింగ్ యార్డు వద్ద అరెకరా భూమి కేటాయింపు, ఒగ్గు కళాకారుల భవన నిర్మాణం తదితర అంశాల ఆమోదం కోసం కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఇందుకు సంబంధించిన ఎజెండాలను కౌన్సిలర్లకు, కోఆప్షన్ సభ్యులకు పంపారు. చైర్ పర్సన్ కప్పరి స్రవంతి, కమిషనర్ యూసుఫ్ మినహా ఏ ఒక్క కౌన్సిలర్ ఈ సమావేశానికి హాజరు కాలేదు. కో ఆప్షన్ మెంబర్ గుంటి శకుంతల ఒక్కరే హాజర్యారు. దీంతో సాధారణ సమావేశం వాయిదా పడింది.

వెంటరాని మద్దతుదారులు

చైర్ పర్సన్ కప్పరి స్రవంతిపై అవిశ్వాసం పెట్టాలని కలెక్టర్, సీడీఎంఏ అధికారులకు కౌన్సిలర్లు ఫిర్యాదులు చేశారు. ఆ నోటీసుల అనంతరం చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ఏ ఒక్క కౌన్సిలర్ సమావేశానికి హాజరుకాకపోవడానికి కారణంగా తెలుస్తోంది. చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం పెట్టాలని 21 మంది కౌన్సిలర్లు నిర్ణయించి అధికారులకు లేఖ ఇచ్చార్రు.అయితే అవిశ్వాసానికి మద్దతు ఇవ్వని మరో ఇద్దరు కౌన్సిలర్లు కూడా ఈ సమావేశానికి హాజరవ్వలేదు. చైర్‌పర్సన్ స్రవంతికి ఒక్క కౌన్సిలర్ కూడామద్దతుగా ఉండకపోవడం చర్చనీయంశంగా మారింది.

రైతు క్షేమంతోనే దేశం సుభిక్షం

వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి

కవాడిగూడ: రైతు బాగుంటేనే దేశ ప్రజలు సుభిక్షంగా ఉంటారని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్ ఆధ్వర్యంలో నిర్వహించే జాతీయ స్థాయి సమగ్ర వ్యవసాయ విజ్ఞాన సదస్సు పోస్టర్‌ను మంగళవారం మంత్రి నిరంజన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ రైతాంగ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. 24 గంటల కరెంట్, కోటి ఎకరాలకు నీరు, రైతు బంధు, రైతు బీమా, రైతు వేదికలను ఏర్పాటు చేసి వ్యవసాయంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలిపారన్నారు. ఫిబ్రవరి 14న గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో వినోభా నగర్ డెవలప్‌మెంట్ సొసైటీ, రామచంద్ర ప్రకృతి ఆశ్రమంలో ఏర్పాటు చేయనున్న సమగ్ర వ్యవసాయ విజ్ఞాన సదస్సుకు రైతులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ 12 రాష్ట్రాలకు చెందిన ఉత్తమ రైతు దంపతులకు పుడమి పుత్ర అవార్డులు వ్యవసాయ అనుబంధ రంగాలలో విశిష్ట కృషి చేస్తున్న వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, డాక్టర్లు, జర్నలిస్టులు, ఎఫ్‌పీవోలను 'కిసాన్ సేవారత్న' అవార్డులతో ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధునిక వ్యవసాయ పనిముట్ల ప్రదర్శన, ప్రకృతి వ్యవసాయ పంటల ప్రదర్శన, అమ్మకాలు, దేశీయ ఆవుల ప్రదర్శన, గ్రామ నిర్మాణ ఇంజినీర్ల ప్రదర్శన, చరఖా ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

రుణాలిచ్చేందుకు బ్యాంకర్ల ఆసక్తి



పొదుపు సంఘాలకు రుణాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: రుణాలు సకాలంలో చెల్లిస్తుండడంతో బ్యాంకర్లు మహిళలకు రుణాలు ఇచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండల మహిళా సమాఖ్య, డీఆర్‌డీఏ సెర్ప్ ఆధ్వర్యంలో పొదుపు సంఘాలకు రుణాల పంపిణీ, మహిళా సంఘాల ద్వారా చేసిన ఉత్పత్తుల స్టాల్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పొదుపు సంఘాలకు ప్రభుత్వం బ్యాంకుల ద్వారా అందజేస్తున్న వడ్డీ లేని రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రూ.2లక్షల నుంచి రూ.20 లక్షల వరకు ఒక్కో పొదుపు సంఘానికి రుణాలను ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు వస్తున్నారని చెప్పారు. ఆర్థికాభివృద్ధి సాధించేందుకు అనువైన వ్యాపారాన్ని ఎంచుకుని రాణించాలని సూచించారు. సమష్టిగా సంఘాన్ని బలోపేతం చేసుకుంటూ వ్యాపారాలు సాగించాలన్నారు. మండలంలోని మేజర్ పంచాయతీల్లోని మహిళా సంఘాలకు ముందుగా సొంత భవనాలు నిర్మిస్తామన్నారు. కేసీఆర్ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. అనంతరం డీఆర్‌డీఏ పీడీ ప్రభాకర్ మాట్లాడుతూ.. మహిళా సంఘాలకు రుణ సౌకర్యం కల్పించి సుస్థిర జీవనోపాధిని కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో లావాదేవీలు నిర్వహిస్తుండడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా 617 సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వార రూ.34.25 కోట్లు, స్త్రీ నిధి నుంచి 237 సంఘాలకు రూ.3.85కోట్ల రుణాల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృపేశ్, జెడ్పీటీసీ సభ్యుడు మహిపాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, ఎంపీడీఓ జయరాంవిజయ్, డీపీఎంలు బాల్‌రాజ్, నర్సింహ, స్వర్ణలత, సూర్య, ఆర్‌ఎం ఉదయ్, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు నిర్మల, కార్యదర్శి మహేశ్వరి, కోశాధికారి జ్యోతి, ఏపీఎం రవీందర్, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ అభ్యర్థికి అవకాశం ఇవ్వండి

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో సంఘం అధ్యక్షుడు సదానందంగౌడ్



మహేశ్వరం జెడ్పీహెచ్ఎస్‌లో ప్రచారం చేస్తున్న ఎస్టీయూ సంఘం నేతలు

మహేశ్వరం: ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఎస్టీయూ అభ్యర్థికి ఎమ్మెల్సీగా గెలిపించి శాసనమండలికి వెళ్లేందుకు అవకాశం ఇవ్వాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సదానందంగౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని పలు పాఠశాలల్లో సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముప్పై ఏళ్లుగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తున్న ఎస్టీయూ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని కోరారు. గతంలో గెలిచి సమస్యలను గాలికి వదిలేసిన వారికి చరమగీతం పాడాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని ఆరోపించారు. బదిలీలను పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. పండిత్, పీఈటీ పోస్టులను ఉన్నతీకరించి వారికి సైతం పదోన్నతులను కల్పించాలని కోరారు. ఈ ప్రచారంలో ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టపాక ప్రవీణ్ కుమార్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఏవీ సుధాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, ఎస్టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జోయల్‌కుమార్, చంద్రశేఖర్, ఏఐఎస్‌టీఎఫ్ సభ్యులు భాస్కర్, పరమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర దొంగ అరెస్ట్

బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం

రామచంద్రాపురం(పటాన్‌చెరు): అంతర్రాష్ట్ర ఘరానా దొంగను రామచంద్రాపురం పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. అతడి నుంచి బంగారు, వెండి ఆభరణాలు, స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం సీఐ సంజయ్ వివరాలు వెల్లడించారు. భారతీ నగర్ డివిజన్ పరిధి హెచ్ఐజీ కాలనీలో నివాసముండే నర్సింగరావు ఇంట్లో చోరీ జరిగింది. నర్సింగరావు కుమారుడు డ్యూటీకి వెళ్లి తెల్లవారుజామున 4 గంటలకు ఇంటికి వస్తాడు. బయట నుంచి తాళం తీసుకునే విధంగా ఇంటి సభ్యులు ఇంట్లో నుంచి తాళం వేసి నిద్రిస్తారు. జనవరి 4వ తేదీన 12 గంటలకు నర్సింగరావు లోపల నుంచి ముందు డోర్‌కి లాక్ చేసి నిద్రించాడు. తెల్లవారుజామున మేల్కొని వచ్చి చూడగా పడక గదిలోని సామాన్లు చిందరవందరగా పడి ఉన్నాయి. బీరువాను పరిశీలించగా బంగారు, వెండి ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించాడు. పోలీసులకు సమాచారం అందించాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టిన పోలీసులు చిలకలగూడకు చెందిన పాత నేరస్తుడు మంత్రి శంకర్ పై అనుమానంతో అతడిపై నిఘా పెట్టారు. ఎట్టకేలకు మంగళవారం నిందితుడు మంత్రి శంకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి బంగారం, వెండి ఆభరణాలు, స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. కాగా మంత్రి శంకర్ పై పలు పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయని, ఐదు పీడీ యాక్ట్‌లు, అనేకసార్లు జైలుశిక్ష అనుభవించి వచ్చినట్లు తెలిపారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

ఫ్లైఓవర్ పొడిగించాల్సిందే..

ఓవైపు రిలే దీక్షలు.. మరోవైపు పనుల అడ్డగింత



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ

శంషాబాద్ : సింప్లెక్స్ వరకు ఫ్లైఓవర్‌ను పొడిగించే వరకు ఉద్యమం ఆపేది లేదని శంషాబాద్ జేఏసీ నేతలు స్పష్టం చేశారు. అవసరమైతే ప్రతి ఇంటి నుంచి వచ్చి జాతీయరహదారిపై బైఠాయిస్తామని హెచ్చరించారు. మంగళవారం ప్యారడైజ్ వద్ద జరుగుతున్న ఫ్లైఓవర్ పనులను జేఏసీ నేతలు అడ్డగించారు. అంతకుముందు సిద్ధంతి ముదిరాజ్ భవన్ ముందు బ్రిడ్జి బడావో.. శంషాబాద్ బచావో నినాదంతో రిలేదీక్షలు ప్రారంభించారు. ముందుగా నిర్ణయించిన అలైన్‌మెంట్ కాకుండా ఫ్లైఓవర్‌ను సిద్ధంతి వరకు మాత్రమే ఏర్పాటు చేయడంతో శంషాబాద్ ప్రజలు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మ అన్నారు. ఫ్లైఓవర్ నిర్మాణంలో ఎన్‌హెచ్ఏ అధికారులు తీరు సరిగ్గా లేదని మండిపడ్డారు. గమ్యం చేరేంతవరకు పోరాడుదామని వైస్ చైర్మన్ బండిగోపాల్ యాదవ్ అన్నారు. శంషాబాద్‌లోని రెండు బస్తీల అనుసంధానం లేకుండా చేయడంతో పాటు ప్రజల జీవనాధారాన్ని కూడా దెబ్బతీసేలా ఫ్లైఓవర్ నిర్మాణం జరుగుతోందని మాజీ సర్పంచ్‌లు ఆర్. గణేష్‌గుప్తా, రాచమల్ల సిద్దేశ్వలు అన్నారు. సిద్ధంతి వద్ద ఫ్లైఓవర్ ఆగిపోతే ట్రాఫిక్ రద్దీ పెరిగి ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతుందన్నారు. ఫ్లైఓవర్ అలైన్‌మెంట్ మార్చితేనే పనులు సాగనిస్తామని నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ డి.వెంకటేష్‌గౌడ్ అన్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి ..

ప్రజల డిమాండ్‌ను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామని ఆర్‌అండ్‌బీ ఈఈ ధర్మారెడ్డి తెలిపారు. ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ భాస్కర్, సీఐ శ్రీనివాస్‌తో పాటు శంషాబాద్ జేఏసీ నేతలు చర్చలు జరిపారు. సిద్ధంతి ఉన్న రెండు ప్రార్థనా మందిరాల తొలగింపుతోనే పాత అలైన్‌మెంట్ సాధ్యపడుతుందని ఈఈ అన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకోవాలని జేఏసీ నేతలు తెలిపారు. గురువారం ఉన్నతాధికారుల బృందం శంషాబాద్‌కు వస్తుందని వారితో చర్చించిన అనంతరం నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్, కౌన్సిలర్లు అజయ్, అమృత, భారతమ్మ, కాంగ్రెస్ నాయకులు శేఖర్, నందరాజ్‌గౌడ్ తదితరులున్నారు.

'అక్రమ బదిలీలకు అడ్డాగా జిల్లా'

తుక్కుగూడ: ఉపాధ్యాయుల బదిలీల విషయంలో రంగారెడ్డి జిల్లా అక్రమ బదిలీలకు అడ్డాగా మారిందని ఎస్టీయూ జిల్లా అధ్యక్షురాలు సుంకరి రాజమణి, ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ మంగళవారం ఆరోపించారు. జిల్లాలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా లేకపోయినా వాటిని భర్తీ చేయడం ప్రభుత్వ పరాకాష్టకు నిదర్శనమన్నారు. నాదర్‌గుల్, సరూర్‌నగర్ పాఠశాలల్లో ఫిజికల్ సైన్స్ పోస్టులు ఖాళీ లేకున్నా ఇతర జిల్లాల నుంచి వచ్చిన వారిని భర్తీ చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బదిలీలను పారదర్శకంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.